సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

దుబ్బాక, నవంబర్ 21: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహ్మద్ హమీద్ సూచించారు. దుబ్బాకలో సమీకృత కార్యాలయ భవనంలో గురువారం డేటా ఎంట్రీ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. సర్వే వివరాలను నమోదు చేయాల్సిన పద్ధతులను ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. దుబ్బాక తహసీల్దార్ సంజీవ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్వే వివరాలపై అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ మహ్మద్ హమీద్

అభయ యాప్‌పై అవగాహన

కొమురవెల్లి, నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో చేర్యాల సీఐ ఎల్.శ్రీనివాస్, కొమురవెల్లి ఎస్సై రాజు ఆధ్వర్యంలో మహిళల రక్షణకు రూపొందించిన అభయ యాప్ గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఆటోకు ఈ అభయ యాప్ స్టిక్కర్‌ను అతికించామన్నారు. మహిళా ప్యాసెంజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్‌కోడ్ స్కాన్ చేస్తే ఆటో డ్రైవర్ వివరాలు, ఫోన్ నెంబర్ వస్తుందన్నారు. ఆటో డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చాన్నారు. పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

భూసేకరణకు రైతులు సహకరించాలి

ఆర్డీవో రామ్మూర్తి

అక్కన్నపేట, నవంబర్ 21 : మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్‌లో భాగంగా కుడి కాల్వకు సంబంధించిన భూసేకరణకు రైతులు సహకరించాలని హుస్నాబాద్ ఆర్డీవో, భూసేకరణ అధికారి రామ్మూర్తి అన్నారు. గురువారం మండలంలోని అంతకపేటలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భూసేకరణ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ కుడి కెనాల్‌లో భాగంగా అంతకపేట గ్రామానికి చెందిన పలువురు రైతుల నుంచి సుమారు 5.01 ఎకరాల భూమిని సేకరిస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ అనంతరెడ్డి, ఇరిగేషన్ డీఈఈ కరుణ, ఎంపీడీవో భానోతు జయరాం, భూసేకరణ నాయబ్ తహసీల్దార్ అరవింద్, గిర్దావర్ యాదగిరి, ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలో పాల్గొన్న ఆర్డీవో రామ్మూర్తి

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

కొమురవెల్లి, నవంబర్ 21 : గజ్వేల్ పట్టణంలో డిసెంబర్ ఒకటి నుంచి రెండు రోజుల పాటు జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై జరిగిన పోరాటాలను, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గజ్వేల్ పట్టణంలో జరిగే మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి రవీందర్, అత్తిని శారద, బొడిగం వరలక్ష్మి, ఉల్లంపల్లి సాయిలు, తాడూరు మల్లే శం, బాలకిషన్, దాసరి చక్రపాణి, నీల భిక్షపతి, తడకపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

చేర్యాలలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చేర్యాల, నవంబర్ 21 : ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకునేందుకు పైసలు ఉంటాయి. కానీ పేద విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించేందుకు ఉండకపోవడం విడ్డూరంగా ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేశ్ ఎద్దేవా చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెం డింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెం ట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. విద్యార్థుల భవిష్యతును దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలల నిర్వాహకులతో చర్చించి కళాశాలలు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల శిరీష, ఎద్దు కార్తీక్, పోతుగంటి సాయికిరణ్, రమేశ్, రాజు, స్వప్న, అంజలి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

రాయపోల్, నవంబర్ 21 : దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన గడ్డమిది నాగలక్ష్మికి రూ. 33వేలు, తుప్పరి బాబుకు రూ.14.500 వేలు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను గురువారం మండల బీజేపీ ఉపాధ్యక్షుడు గడ్డమిది స్వామి అందజేశారు. మండల ఎస్సీ మోర్చా నాయకులు తిరుపతి, సత్తయ్య,యాదగిరి,రాజు, సురేశ్, కిష్ట య్య, చంద్రం, కృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

'ప్రజా పాలన' విజయోత్సవాలపై నిరసన

సిద్దిపేట, నవంబర్ 21: కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల పేరిట ఉత్సవాల నిర్వహిస్తుండడంతో గురువారం ఉదయం సిద్దిపేట రూరల్ మండలం రావురూకుల గ్రామంలోకి ప్రచార నిమిత్తం వెళ్లగా గ్రామ ప్రజలు సంవత్సర కాలంలో ఏం చేశారంటూ నిలదీశారు. కళ యాత్రను గ్రామంలో నుంచి తిప్పి పంపించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విద్యార్థులు కరాటేలో రాణించాలి

దుబ్బాక, నవంబర్ 21 : విద్యతో పాటు కరాటేలో విద్యార్థులు రాణించాలని దుబ్బాక ఎంఈవో ప్రభుదాస్ సూచించారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో కరాటే తరగతులను ఎంఈవో ప్రభుదాస్ ప్రారంభించారు. విద్యార్థులు తమ ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో అవసరమని సూచించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో ప్రభుదాస్

చేపల ఉత్పత్తిని పెంచాలి

మత్స్య శాఖ జిల్లా అధికారి వరదారెడ్డి

సిద్దిపేట టౌన్, నవంబర్ 21 : చేపల ఉత్పత్తిని శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని సిద్దిపేట జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వరల్డ్ ఫిషరీస్ డేను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరదారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ ప్రముఖలు, మత్స్య రంగ నిపుణులు, రైతులతో 1997లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో నవంబర్ 21న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ప్రపంచం మొత్తానికి మత్స్య అభివృద్ధి చాలా అవసరమన్నారు. చేపల్లో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడుతూ ఫిషరీస్ విద్యార్థులు చాలా చక్కగా పనిచేస్తున్నారని ప్రయోగాలు చేస్తూ విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్‌లో గొప్ప అవకాశాలు లభిస్తాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి,అధ్యాపకులు గోపాల సుదర్శనం, హేమలత, జగదీశ్వరాచారి, పుణ్యమ్మ, వైకుంఠం, రామ్‌కుమార్, వెంకటేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 21: ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ మత్స్యకారుల జెండాను ఎగురవేశారు. ముదిరాజ్ సంఘం కుల పెద్ద పోతిరెడ్డి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు గొడుగు జంపన్న, సొసైటీ సభ్యులు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, నవంబర్ 21: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని పల్లెపహాడ్ లోకేకేకట్ చేసి మత్స్యకారులు సంబురాలు జరుపుకొన్నారు. పల్లెపహాడ్‌లో బైక్‌ర్యాలీని ర్వహించారు. అధ్యక్షుడు కనకయ్య, నవీన్, నాగరాజు, నర్సింహులు, శ్రీనివాస్, నగేశ్, మధు, మల్లేశం పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, నవంబర్ 21: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను మండలంలోని గ్రామాల్లో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ మండలాధ్యక్షుడు అక్కరవేణి పోశయ్య జెండాను ఆవిష్కరించారు. మిగతా గ్రామాల్లో ఆయా గ్రామశాఖ అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 21 : మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మత్స్యకార జెండా విష్కరణ చేశారు. మత్స్యకార సంఘం జిల్లా డైరెక్టర్ పెండెల అయిలయ్య, హుస్నాబాద్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

బెజ్జంకి : మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు

సిద్దిపేట టౌన్ : కళాశాలలో ఏర్పాటు చేసిన ఆక్వేరియాలను పరిశీలిస్తున్న అధికారి వరదారెడ్డి

పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి

మిరుదొడ్డి, నవంబర్ 21 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 90 శాతం మంది ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను అనుభవిస్తూ దుర్భమైన జీవనం సాగిస్తున్నారని ధర్మ సమాజ్ (డీఎస్పీ) పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు అన్నారు. గురువారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాల ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చాలని కోరుతూ తహసీల్‌లో తహసీల్దార్ హరి కిషన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తూ అర్హతను బట్టి ఉపాధి అవకావాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ నాయకులు దీపక్ రాజ్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ హరి కిషన్‌కు వినతి పత్రం అందజేస్తున్న ర్యాగట్ల చందు

బాక్సింగ్ రాష్ట్ర స్థాయికి నిఖిల్ ఎంపిక

మిరుదొడ్డి, నవంబర్ 21 : ప్రభుత్వం ఈ నెల సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో ఈనెల 20న బాక్సింగ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీల్లో మిరుదొడ్డి మండలంలోని అల్వాల-చెప్యాల క్రాస్ రోడ్డు లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి నిఖిల్ ఎస్‌జీఎఫ్ అండర్-19 విభాగంలో బాక్సింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 22న హైదరాబాద్‌లో జరిగే బాక్సింగ్ క్రీడల్లో పాల్గొనున్నారు. నిఖిల్‌ను ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

దివ్యాంగుల హక్కుల నూతన మండల కమిటీ ఎన్నిక

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 21 : కుకునూరుపల్లి మండల కేంద్రంలో గురువారం దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా అమ్ముల బాలనర్సయ్య, అధ్యక్షుడిగా తన్నీరు సాయిలు, ఉపాధ్యక్షుడిగా మేకల కనకయ్య, గణేశ్, ఎండీ. బీబీపాషా, కార్యదర్శిగా కోరే శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రాజు, బొల్లిపల్లి బాలలక్ష్మి, రాములు, కోశాధికారిగా వెంకటేశ్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు

చేర్యాల, నవంబర్ 21 : జనగామ, సిద్దిపేట ప్రధాన రహదారిలో ముస్త్యాల గ్రామ శివారు క్రాస్ రోడ్డు వద్ద తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో గురువారం ప్రమాద ప్రదేశాన్ని సీఐ శ్రీను, ఎస్ఐ నిరేశ్, ఆర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించారు. ఆర్ అండ్‌బీ అధికారుల సమన్వయంతో థర్మోప్లాస్టిక్ పెయింట్స్, హజ్డాడ్ మార్కర్, రేడియం స్టడ్స్, సైనింగ్ బోర్డ్స్, వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 21 : నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్జి స్వాతిరెడ్డి సూచించారు. జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతిరెడ్డి మాట్లాడుతూ టోల్ ఫ్రీ నంబర్ 15100 ద్వారా వచ్చే కాల్స్‌కు న్యాయవాదులు న్యాయపరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. అంతకు ముందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీస్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సిబ్బంది బాలయ్య, శ్రీకర్ రెడ్డి, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జడ్జి స్వాతిరెడ్డి

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి భూమి పూజ

బెజ్జంకి, నవంబర్ 21 : మండలంలోని తోటపల్లిలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాన్ని సకాలంలో నాణ్యతగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. దాచారంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దుస్తువులు, బూట్లను పంపిణీ చేశారు. ఎంఈవో మహతి లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు దామోదర్, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తువులు అందజేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రతిభను వెలికి తీయాలి

సిద్దిపేట టౌన్,నవంబర్ 21 : విద్యార్థులలో సైన్స్ ప్రతిభను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సిద్దిపేట మండల, అర్బన్ విద్యాధికారులు కొత్త రాజిరెడ్డి,రాజ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ప్రతిభ పోటీలు సిద్దిపేట ఎన్జీవోస్ భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ పోటీల్లో 45 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని, సిద్దిపేట భారత్‌నగర్ శ్రీవాణి పాఠశాల, ఇంద్రనగర్, మిట్టపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల, ఇర్కోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబర్చి మొదటి బహుమతులను అందుకున్నారు. సైన్స్ పోటీల్లో మొదటి స్థానంలో నిలచి ప్రతిభ చాటాన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సైన్స్ అధికారి మహేందర్, రమేశ్, అరుణ, నరేందర్,శ్రీనివాస్, సుధాకర్, పోచయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి బహుమతి గెలుచుకున్న శ్రీవాణి పాఠశాల విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న విద్యాధికారి

కేసీఆర్ జపం చేస్తూ కాలంవెల్లదీస్తున్న రేవంత్

బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట, నవంబర్ 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిపోతున్నా ప్రజాపాలన గాలికి వదిలి సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ జపం చేస్తున్నారని బీఆర్ఎస్వీ నాయకులు బండి శ్రీ కాంత్ గుజ్జరాజు అన్నారు. గురువారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో బీఆర్ఎస్వీ నాయకులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి పిట్ల రాకేశ్‌లతో కలిసి గుజ్జరాజు బండి శ్రీకాంత్ మాట్లాడారు. అభివృద్ధి పనులు చేయకుండా విమర్శలకే సీఎం పరిమితం అయ్యాడని విమర్శించారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి

సిద్దిపేట, నవంబర్ 21: పట్టణంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని 13వ వార్డులో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం 21వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట కౌన్సిలర్ విఠోబా తదితరులు ఉన్నారు.

పట్టణంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

జయశంకర్ సార్ స్ఫూర్తితో సామాజిక సేవ

చేర్యాల, నవంబర్ 21 : ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో జయశంకర్ ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు జింకల పర్వతాలుయాదవ్ తెలిపారు. జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలోని పాఠశాలలో వందశాతం హాజరు నమోదు ఉన్న విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.3500 విలువైన రేంజర్ సైకిల్, ద్వితీయ బహుమతి క్యారం బోర్డులు అందజేశారు. అనంతరం గ్రామంలో ఉన్న నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గర్నేపల్లి చంద్రం, కార్యదర్శి అప్పల బాబు, కోశాధికారి మేడమైన కుమార్, సలహాదారుడు పోరెడ్డి అనిల్, సభ్యులు జింకల మోహన్, పోలోజు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రేంజర్ సైకిల్ అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 21 : కొండపాక మండలంలోని వెలికట్టె చౌరస్తా సమీపంలోని శ్రీ కృప ఫార్మసీ కళాశాలో గురువారం విద్యార్థులకు చేర్యాల ఎక్సైజ్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు (నార్కోటిక్ డ్రగ్స్)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సైలు సురేశ్, సువర్ణ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తాయన్నారు. మత్తు పదార్థాలు ఎవరైనా అమ్మినా తీసుకున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మంజునాథ్, ప్రొఫెసర్ డాక్టర్ గణేశ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్సై సురేశ్

పేదలపై భారం మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 21 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో సీపీఎం మండల ప్రథమ మహా సభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల స్వామి, శశిధర్, భాస్కర్, రవి కుమార్, అరుణ్ కుమార్, సింగిరెడ్డి, నవీన్, శిరీష, క్రాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహా సభలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

మాజీ ఎంపీటీసీ పై తేనెటీగల దాడి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 21 : గీత కార్మికుడు, మాజీ ఎంపీటీల ఫోరం మిరుదొడ్డి మండల అధ్యక్షుడిపై తేనెటీగలు దాడి చేసిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లిలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం మిరుదొడ్డి మండలాధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్ వ్యవసాయంతో పాటు గీతా కార్మికుడిగా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం ఎప్పటి మాదిరిగానే ఈత చెట్ల వద్దకు కల్లు తీసుకురావడా నికి వెళ్లాడు. ఇదే క్రమంలో తేనెటీగలు ఒక్కసారిగా బాలమల్లేశం గౌడ్‌పై దాడి చేయడంతో వెంటనే బాధితుడిని సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించారు.

పరామర్శ..



ప్రభుదాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేంద్రమంత్రి

నారాయణరావుపేట, నవంబర్ 21 : రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ ఆర్గనైజర్, తెలంగాణ ఇన్‌చార్జి కొంపెల్లి ప్రభుదాస్ కుమారుడు కొంపెల్లి సాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కేంద్రమంత్రి రాందాస్ అథేవాలే గురువారం సాగర్ కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీకి క్రియాశీలక నాయకుడని కొనియాడారు.

ఆర్థిక సాయం

తొగుట, నవంబర్ 21 : తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బోయిని కిషన్ ఇటీవల మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగల సాయి పరామర్శించి, బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. వెంట కృష్ణ, గోపాల్, ప్రశాంత్, స్వామి, యాదయ్య, బాల్‌రాజు నరేశ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప దీక్ష కరపత్రాల ఆవిష్కరణ

చేర్యాల, నవంబర్ 21 : ఈ నెల 30న పట్టణంలోని నిర్వహించే ప్రజా సంకల్ప దీక్షకు సంబంధించిన కరపత్రాలను పట్టణంలో గురువారం రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టి చేర్యాల వైపు మళ్లించడానికి ప్రజా సంకల్ప దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు పుర్మ ఆగంరెడ్డి, అంకుగారి శశిధర్‌రెడ్డి, గిరి కొండల్‌రెడ్డి, తోకల ఉమారాణి, అందె అశోక్, అందె బీరయ్య, గూడ రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, ఆరుట్ల వినిత్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్21: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అంశాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసేందుకు ప్రభుత్వం డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని రైతువేదికలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహ్మద్ ఏజీ రహీం మాట్లాడుతూ ఆపరేటర్లు సర్వేలోని అంశాలను తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎంఈవో వరదరాజు, ఆర్ఐ రమేశ్, ఏఎస్‌వో మహేందర్, ఈసీ పరశురాములు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్

జగదేవపూర్, నవంబర్ 21 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను గురువారం ఆదర్శ పాఠశాలల డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని పలు రకాల రికార్డులను పరిశీలించారు. వివిధ రకాల రికార్డులను తనిఖీ చేశారు. ఎంవో మంజరి రవికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ స్లీవ్‌రాజ్, అధ్యాపకులు రాము, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పుస్తకాలే మన జీవన గమనాన్ని నిర్దేశిస్తాయి..

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 21 : పుస్తకాలే మన జీవన గమనాన్ని నిర్దేశిస్తాయని కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కొండపాక బాలికల గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పుస్తకాలు మంచి నేస్తాలని, పుస్తకం విజ్ఞానాన్ని పెంచుతుందన్నారు. చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చున్నారు. ప్రిన్సిపాల్ సవిత, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యకు చెక్

చేర్యాల, నవంబర్ 21 : నాగపురి గ్రామ నల్లపోచమ్మ ఆలయ పరిసరాల్లో తాగు నీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులతో పాటు షాపుల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి స్థానిక నాయకులకు తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే పల్లా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ డీఈ కృష్ణ, ఏఈ దివ్య, పంచాయతీ కార్యదర్శి రాజు గురువారం నల్లపోచమ్మ ఆలయ పరిసర ప్రదేశాన్ని సందర్శించి ప్రజలకు నీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాట్లు తదితర వాటిని నమోదు చేసుకున్నారు. మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింహులు, అధికారులకు వివరించారు.

24న కబడ్డీ జట్టు ఎంపిక

గజ్వేల్, నవంబర్ 21: ఈనెల 24న ఆదివారం సీనియర్ మహిళా కబడ్డీ క్రీడాకారిణిల జట్టు ఎంపికను గజ్వేల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సీ.సంతోష్‌గుప్తా, శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఇందులో పాల్గొనే వారు జిల్లా క్రీడాకారులై ఉండాలని, ఎంపికైన వారు డిసెంబర్ 7 నుంచి 10 వరకు లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అక్కడ జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టులో ఎంపికైన వారు ఒరిస్సాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో ఆడనున్నట్లు తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

డి.అనురాధ, భర్త: డి.రవీందర్, నివాసం: రామ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ అను నేను సిద్దిపేట జిల్లా, ములుగు (మం), బండమైలారం (గ్రా) వద్దగల ప్లాట్ నెం. 179, మొత్తం విస్తీర్ణం 1000 చ.గజాల సర్వే నెం. 7/A, 7/AA లలోని భూమికి యజమానిని. నేను హైదరాబాద్ నుండి బండమైలారంకు కారులో వెళుతుండగా, నా ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 350/2006 పోయినది. దొరికినవారు సంప్రదించండి:
09908324109